సర్పంచ్‌కు నోటీసులు జారీ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:
చిన్నశంకరంపేట మండలం అంబాజిపేట గ్రామానికి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు లక్ష్మణ్, మల్లాగౌడ్, యాదగిరి, శ్యామల, ఆసీయాబేగం,రాణిలు ఎంపీడీవో ప్రవీణ్‌లకు, ఉపసర్పంచ్ మమత డీపీవో సాయిబాబాకు గత రెండు రోజుల క్రితం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. గురువారం ఎంపీవో గిరిదర్‌రెడ్డి స్పందించి సర్పంచ్ సాయిలకు నోటీసులు జారి చేశారు. గ్రామంలో ఇప్పటివరకు నర్సరీని ఎందుకు ఏర్పాటు చేయలేదని, పారిశుద్యంపై నిర్లక్ష్యం వహిస్తూ గ్రామస్థులను ఇబ్బందులకు గురి చేయడం వంటి అంశాలను నోటిసులో పేర్కొన్నారు. మూడు రోజుల్లో లికిత పూర్వకంగా సంజాయిషి పత్రాన్ని కార్యలయంలో అందించాలని, లేని యెడల ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

బడ్జెట్‌లో నూతన మండలాలకు నిధులు కేటాయించాలి

మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి2 ప్రభాతవార్త: రాష్ట్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో మెదక్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన హవేళిఘనపూర్,నిజాంపేట మండలాలకు నిధులు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెండు మండలాల్లో తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలన్నారు. అలాగే ఎన్డీఎస్ఎల్ షుగర్ ఫ్యాక్టరీని తిరిగి పునరుద్ధరించే విధంగా చర్యలు చేపడుతూ నిధులు కేటాయించి ఫ్యాక్టరీ తెరిపించాలన్నారు. అలాగే మెదక్ నుండి మీర్జాపల్లికి నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తూ ఆ రైల్వే లైన్‌కి అయ్యే ఖర్చులో సగ భాగం రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా బడ్జెట్‌లో పొందుపరుసానతరని ఆశిస్తున్నట్లు తెలిపారు. రామాంపేటని రెవెన్యూ డివిజన్‌గా మార్చి నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా బడ్జెట్‌లో పొందుపరుస్తారని ఆశిస్తూ సిఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రడ్డిలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

హజ్ హౌజ్ నిర్మాణానికి కోటి రూపాయలు

-జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, పిబ్రవరి 2, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలో మినీ హజ్ మౌజ్ నిర్మాణానికి ప్రభుత్వం 1 కోటి రూపాయలను మంజూరు చేసిందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలతో కలిసి మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం అన్ని హంగులు, సౌకర్యాలలు, వసతులతో కూడిన హజ్ హౌజ్ నిర్మాణానికి ఇటీవలే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దీన్, నాయకులు గోరేమియా, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో కలెక్టర్ పర్యటన

ఓపెన్ ప్లాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

గజ్వేల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):
గజ్వేల్ మండలం ముట్రాజ్‌పల్లి గ్రామ శివారులో మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలు నివసిస్తున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ గురువారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పర్యటించారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాలైన ఎర్రవల్లి, సింగారం, వేములఘాట్, పల్లెపహాడ్, ఏటిగడ్డకిష్టాపూర్ గ్రామాల ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పన మరియు ఓపెన్ ప్లాట్ల గురించి ఒక్కో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఓపెన్ ప్లాట్లు చేయాల్సిన లే అవుట్ పనులు భూమి చదును, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఈ ప్లాట్లకి మిషన్ భగీరథ కనెక్షన్ కూడా ఇవ్వాలని, వాటర్ ట్యాంకులను త్వరగా పూర్తి చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ, మిషన్ భగీరథ నీటి సమస్య, వైకుంఠధామాలు, గుడులు, అంగన్‌వాడీలు అక్కడక్కడ అసంపూర్తిగా వదిలేసిన సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో దాదాపు అన్ని పనులు పూర్తి కావచ్చాయని మిగతా వసతులు కూడా త్వరలో తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామపంచాయతీ నిధుల నుండి చెట్లు పెంచడం, చిన్న చిన్న పార్కుల ఏర్పాటు, వీధిదీపాలు అమర్చుకోవాలన్నారు. అనంతరం ఓపెన్ ప్లాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి కాంట్రాక్టర్‌కు సూచనలు ఇచ్చారు. పనులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్లను, అదనపు తరగతి గదుల నిర్మాణాలను పరిశీలించారు. పాఠశాల వద్ద పెద్ద బండ ఉన్నందున దాని పక్కన ఎత్తుగా ప్రహారీ నిర్మించాలన్నారు. 330 మంది పిల్లలు చదువుకుంటున్న పాఠశాలలో నీరు సరిగా రావట్లేదని సిబ్బంది కలెక్టర్‌కు తెలుపగా మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పించి బోర్‌ను రిపేర్ చేపించాలని అధికారులకు సూచించారు. కొంత మంది ఓపెన్ ప్లాట్ల గుండా కెనాల్ వెళ్తుండగా వారికి ప్లాట్లను వేరే దగ్గర కేటాయించాలని అన్నారు. అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి మార్చి చివరి వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓలు అనంతరెడ్డి, విజయేందర్‌రె డ్డి, టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ మధుసూదన్, మిషన్ భగీరథ డిఈ సుమలత, కాంట్రాక్టర్లు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ఓ వరం

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:
కంటి చూపుతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు కార్యక్ర మం ఒక వరం లాంటిదని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఉద్యోగులకు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవయవాలలో అన్నింటికన్నా ప్రధానమైంది కళ్లని, ఏ చిన్న సమస్య వచ్చినా, కళ్లు మసకగా కనిపించిన వెంటనే కంటి వెలుగు శిబిరాలలో వైద్య పరీక్షలు చేయించుకోవలసిందిగా సూచించారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు, ఐడ్రాప్స్, కంటి అద్దాలు పూర్తిగా ఉచితంగా ఇస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అంతకుమందు కలె క్టర్ భాంచర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మల్లన్న క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

కొమురవెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :
రాష్ట్రంలో ప్రముఖ అలయాల్లో ఒకటైన కొమురవెల్లి మల్లన్న క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి దానికి అనుగుణంగా పనులు చేపడుతున్నామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. కొమురవెల్లి మల్లన్న అలయ నిధులు రూ.42 లక్షల వ్యయంతో నిర్మించిన సులబ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే గురువారం అలయ చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా నిధులు సైతం మంజూరు చేస్తున్నారని ఇప్పటికే రూ.1200 కోట్ల వ్యయంతో యాదాద్రి క్షేత్రాన్ని దేశంలో ఏ దేవాలయం లేని విధంగా అధునికరించినట్లు తెలిపారు. కొమురవెల్లి మల్లన్న క్షేత్రం సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ, మంత్రి తన్నీరు హరీష్‌రావు కృషితో అభివృద్ధి సాధించిందన్నారు. ఇప్పటీ వరకు మల్లన్న క్షేత్రంలో చేసిన అభివృద్ధి పనులే కాకుండా మరిన్ని అభివృద్ధి పనులను త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. విజయవాడ కనకదుర్గ అలయంలో ఉన్న విధంగా రూ. 13 కోట్ల వ్యయంతో మల్లన్న క్షేత్రంలో నూతనగా క్యూలైన్ నిర్మించడం జరుగుతుందన్నారు. అలాగే అమ్మవార్లు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలకు బంగారు కిరీటాలు తయారు చేయిస్తున్నామని..వచ్చే కళ్యాణోత్సంలోగా అమ్మవార్లకు స్వర్ణ కిరీటాలు ఏర్పాటు చేస్తామన్నారు. స్వామి వారి అలయానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు అలయ అధికారులు, పాలకమండలి, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపిలు బద్దిపడిగే కృష్ణారెడ్డి, పుల్లంపల్లి కరుణాకర్, జడ్పీటిసి సిలువేరు సిద్దప్ప, అలయ డైరెక్టర్లు సూటిపల్లి బుచ్చిరెడ్డి, నర్ర రఘువీరారెడ్డి, కాసర్ల కనకరాజు, పచ్చిమడ్ల సిద్దిరాములు, కందుకూరి సిద్ది లింగం, చెట్కూరి తిరుపతి, నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, తలారీ కిషన్, ముత్యం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

కంటి వెలుగు సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

కంటి వెలుగు శిబిరంలో అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

- పని చేస్తారా? లేదా ఇంటికి వెళ్తారా?
- కౌడిపల్లి మెడికల్ అధికారికి మెమో జారీ
జిల్లా కలెక్టర్ రాజర్షి షా

కౌడిపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:
ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కౌడిపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు సిబ్బందిపై కలెక్టర్ రాజర్షిషా కన్నెర చేశారు. గురువారం కౌడిపల్లి గ్రామానికి కలెక్టర్ తనిఖీ నిమిత్తం వస్తే గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు లేక పోవడం పట్ల వైద్యాధికారులను, పంచాయతీ కార్యదర్శిని నిలదీసి ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వలేదా? శిబిరం వద్ద ఎందుకు హాజరు కావడంలేదని కలెక్టర్ ఆరా తీశారు. కంటి వెలుగు శిబిరానికి గ్రామంలో ఉన్న 18 నుంచి 80 సంవత్సరాల వయస్సు కల్గిన అందరికి కంటి పరీక్షలు, స్క్రీనింగ్ జరిపించి తీరాలని ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ ఓటర్ల నమోదు రిజిస్టర్ ప్రకారం 80 నుండి 90 శాతం వరకు గ్రామ ప్రజలకు స్క్రీనింగ్ చేసి, లక్ష్యాని పూర్తి చేయాలని, లేని పక్షంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ, ఆశా వర్కర్, ద్వాక్రా వీవోల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కౌడిపల్లి గ్రా మ ఓటర్ల ప్రకారం 2500 మందికి కంటి పరీక్షలు చేయాల్సి ఉండగా కంటి వెలుగు ప్రారం భమై నేటికి 10 రోజులు దాటినా లక్ష్యం పూర్తి చేయకపోగా కేవలం 1037 మందికి మాత్రమే స్క్రీనింగ్ చేయడం పట్ల సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. ప్రతి రోజు కంటి వెలుగు కార్య క్రమం ఉదయం 6.00 నుండి సాయంత్రం 6.00 గంటల వరకు శిబిరాన్ని నడిపించాలని ఆయన తెలిపారు. 1463 మందిని కేవలం ఆరు రోజుల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా సమయం తక్కువ ఉన్నందున ప్రతి రోజు శిబిరాన్నికి దాదాపు 200 మందిని రప్పించాలని ఆయన తెలిపారు. శిబిరంలో కంటి పరీక్షలు పూర్తి చేయగానే మెడికల్ ఆఫీసర్ కంటి అద్దాలు అవసరమా? లేదా? తెలుసుకున్న తరువాత అవసరం లేకుంటే టెబుల్ సంఖ్య స్టాంపును వేసి పంపించాలని ఆయన తెలిపారు. కాగా టెబుల్ 1 నంబర్ స్టాంపును తనకు ఇవ్వలేదని బృందం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ తెలియ జేయగా వెంటనే కలెక్టర్ పిహెచ్ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ అసమర్థతను గ్రహించి స్టాంపును సమకూర్చక పోయిన మెడికల్ ఆఫీసర్‌కు మెమో జారీ చేయమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్ నాయక్‌కు ఆదేశాలాలు జారీ చేశారు. డిఎం అండ్ హెచ్ఓ చంద్‌నాయక్, డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ విజయ నిర్మల, మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, డిప్యూటి తహ శీల్దార్ తారాబాయి, కంటి వెలుగు శిబిరం మెడికల్ ఆఫీసర్ రమేశ్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ఐకెపి ఎపిఎం సం గమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, కారోబార్ యేల్లం పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యఆరోగ్య అధికారి చంద్ నాయక్

లక్ష్యాని చేరుకోవాలంటే 150 మందికి స్క్రీనింగ్ చేయాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్ నాయక్

కౌడిపల్లి, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:
కంటి వెలుగులో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాని చేరుకోవాలంటే ప్రతి రోజు కంటి వెలుగు శిబిరం సిబ్బంది తప్పకుండా 150 మందిని స్క్రీనింగ్ చేయాల్సి ందేనని జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి డాక్టర్ చంద్ నాయక్ తెలిపారు. గురువారం కౌడిపల్లి గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కంటి వెలుగు లక్ష్యం అధిగమించడానికి వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా 41 బృందాలు, కలెక్టర్ కార్యాలయంలో ఒక బఫర్ బృందం ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 54 గ్రామాలు, 10 వార్డులు పూర్తి చేయగా, 36 గ్రామ పంచాయతీలలో, 5 మున్సిపల్ కార్యాలయాలల్లో కంటి వెలుగు పరీక్ష కేంద్రాలు నడుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 42 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 7300 మంది రోగులకు రీడింగ్ అద్దాలు అందజేసినట్లు ఆయన అన్నారు. 7200 మందికి కంటి చూపు అద్దాలకు అర్డర్ ఇవ్వడం జరిగినట్లు ఆయన తెలిపారు. వారికి వారం లోపు అద్దాలు రావడం జరుగుతుందని వచ్చిన వెంటనే అద్దాలను లబ్దిదారుల ఇంటికి నేరుగా ఆశా వర్కర్, అంగన్‌వాడి కార్యకర్తలు వెళ్లి పంపిణి చేసి, వారి ఫోటోనీ ట్యాబ్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ విజయ నిర్మల, మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ తారబాయి, ఎంపిడిఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి వెంకట్, కారోబార్ యేల్లం పాల్గొన్నారు.

భూసేకరణ త్వరితగతిన పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:
జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశం నిర్వహించి భూ సేకరణ, స్ట్రే బిట్స్, భూ సమీకరణ, ధరణి, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి డివిజన్ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ వేగవంతంగా పూర్తిచేసి, ఆయా భూములకు సంబంధించి అవార్డు పాస్ చేసి భూమిని స్వాధీనం చేయాలని సంబంధిత ఆర్డీఓలకు సూచించారు. ఎలాంటి సమస్యలు లేకుండా త్వరితగతిన భూసేకరణ పూర్తి కావాలన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర, నేషనల్ హైవే 161లకు సంబంధించి భూమిని స్వాధీనం చేయాలని సంబంధిత తహసిల్దార్ ఆర్డీవోకు సూచించారు. బల్క్ భూ సమస్యలున్న గ్రామాలకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 7 లోగా ఓటర్ కార్డ్‌ను ఆధార్ అనుసంధానం కనీసం 90 శాతం పూర్తి కావాలన్నారు. చౌక ధరల దుకాణాల డీలర్ల ఖాళీలను నోటిపై చేయాలని ఆర్‌డిఓలకు సూచించారు. 15 రోజుల పాటు దృష్టి సారిస్తే అన్ని సమస్యలు పరిష్కరించవచ్చన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి అనివాష్ నాయక్, డిప్యూటీ ఇన్స్పెక్టర్స్ ఆఫ్ సర్వే, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తాహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యకు విలువ ఇవ్వని కేంద్ర ప్రభుత్వం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి.. విద్యకు విలువ లేకుండా చేసిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. విద్యారంగానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం పార్లమెంటు ఎన్నికల దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన ఎన్నికల బడ్జెట్ తప్ప విద్యార్థులకు, యువకులకు ఈ బడ్జెట్ ద్వారా ఒరిగిందేమిలేదన్నారు. బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన మోడీ ప్రభుత్వం మాత్రం విద్యారంగం పట్ల చిన్న చూపు చూస్తూ కనీసం 5 శాతం నిధులు కూడా కేటాయించలేదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ కార్పోరేట్ కంపెనీలకు దోచి పెడుతుందన్నారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ విభజ హామీలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. కేంద్రీయ విద్యాలయాలు, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుకు మొండి చెయ్యి చూపిందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో పెద్దయెత్తున్న అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జనార్ధన్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్, ప్రవీణ్, సాహిల్, సంతోష్, ఉపేంద్ర,ఫర్వీద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

మీ కోసం కార్యక్రమానికి చక్కటి స్పందన

వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

భారీగా తరలివచ్చిన ప్రజలు

మెదక్ అర్బన్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:
ఓ వైపు నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుండటంతో పాటు, మరో వైపు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి నెల 2, 16వ తేదీల్లో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధికారులతో కలిసి క్యాంపు కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భా గంగా గురువారం క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన లభించింది. మెదక్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి తమ సమస్యలను పరిష్కరించాని విన్నవించుకున్నారు. పింఛన్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. మెదక్ పట్టణంలోని 13వ వార్డులోని ప్రజలు వారికి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని స్థానిక కౌన్సిలర్ సులోచన ప్రభురెడ్డి ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్మశాన వాటిక స్థలం కోసం మెదక్ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మెదక్ పట్టణంలోని కొన్ని వార్డుల్లో మిషన్ భగీరథ నీళ్లు తక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని అక్కడే ఉన్న కమీషనర్‌ను ఆదేశించారు. పలు సమస్యలపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించారు. అందుబాటులో లేని అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలను వివరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. అనంతరం హవేళిఘనపూర్ మండలానికి చెందిన 105 మందికి, మెదక్ పట్టణానికి చెందిన 6 మందికి మొత్తం 111 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, హవేళి కమీషనర్ జానకిరామ్‌సాగర్, వివిధ శాఖల అధికారులు, ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, తహశీల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ కిషోర్, కోఆప్షన్ సభ్యులు ఉమర్ మొహిద్దీన్, హవేళిఘనపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాస్, చెన్నాగౌడ్, లక్ష్మీనారాయణ, లింగం, నాయకులు రాగి అశోక్, శ్రీధర్ యాదవ్, కృష్ణాగౌడ్, ప్రభురెడ్డి, కొంపల్లి సుభాష్‌రెడ్డి, నోముల శ్రీకాంత్, సతీష్‌రావు, మ్యాకల సాయిలు, సాయాగౌడ్, వెంకట్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, రాజు, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన సంబంధిత జిల్లా అధికారులు

హరీష్‌రావును కలిసిన సునీతాలక్ష్మారెడ్డి, దుర్గేశ్వర్‌రెడ్డి తదితరులు

ప్రైవేటు జూ.కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

నర్సాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: ప్రైవేటు జూనియర్ కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును ఉమ్మడి మెదక్ జిల్లా ప్రైవేటు జూనియర్ కళాశాలల సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గేశ్వర్‌రెడ్డి, నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ నెల 5వ తేదీ నుండి జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రైవేటు జూనియర్ కళాశాలల సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవేటు జూనియర్ కళాశాలల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రదాన కార్యదర్శి దుర్గేశ్వర్‌రెడ్డి తో పాటు ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ దివ్య మహిపాల్‌రెడ్డి

కౌడిపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహమ్మద్‌నగర్ గ్రామ సర్పంచ్ బాన్సువాడ దివ్యమహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహమ్మద్‌నగర్ గ్రామ పంచాయతీలో కంటి వెలుగు శిబిరాని సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి దలావత్ రాజునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్య మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షల అనంతరం ఉచితం మందులు, అవసరముంటే కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగునని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, బిఆర్ఎస్ యూత్ మాజీ మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, బురిగారి వెంకన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

భాష పండితులను అప్‌గ్రేడ్ చేయాలి

హెచ్ఎంకు వినతి పత్రం ఇస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న భాష పండితులు

పాపన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: భాష పండితులను అప్‌గ్రేడ్ చేయాలంటూ పాపన్నపేటలోని ఉన్నత పాఠశాల పండితుల ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేస్తూ పాఠశాల హెచ్ఎం హరి సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా భాష పండితులు వీరేశం మాట్లాడుతూ ఇక నుంచి 9, 10వ తరగతి విద్యార్థులకు విద్యా బోధన చేయమని, ప్రత్యేకతరగతులు నిర్వహించమన్నారు. గతంలో సిఎం కెసిఆర్ తెలుగు మహాసభల సందర్భంగా భాష పండితులను వెంటనే అప్‌గ్రేడ్ చేస్తామని హామీని, 2021లో జీవో 2, 3ను సైతం జారీ చేశారని గుర్తుచేశారు. సిఎం జీఓను జారీచేసినా దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించని చందంగా అధికారులు జీవోలకు కార్యరూపం తేవకపోవడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న పం డితులకు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మద్దతు ప్రకటించింది. వినతి పత్రాన్ని ఉన్న తాధికారులకు నివేదిస్తామని ప్రధానోపాధ్యాయులు హరిసింగ్ పేర్కొన్నారు.

డిసిసిబి సేవలపై కళాజాత

కళాకారులతో పాటు బ్యాంక్ అధికారులు తదితరులు

నర్సాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: డిస్ట్రిక్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కస్టమర్లకు అందిస్తున్న సేవలపై గురువారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ విజయలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారావు, పిఏసిఎస్ సిఈఓ వెంకటస్వామిగౌడ్, సిబ్బంది మహేశ్, ప్రశాంత్ తదితరులు కళాజాత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వారు మాట్లాడుతూ జిల్లా కోఆపరేటివ్ కేంద్ర బ్యాంక్ నుండి రైతులకు, ఖాతాదారులకు పాడి, పౌల్ట్రీ పరిశ్రమకు, గృహనిర్మాణాలకు రుణాలను అందిస్తున్నామన్నారు. అంతేగాక బంగారు ఆభరణాలపై రుణాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బ్యాంక్ సేవలపై కళాజాత ప్రదర్శనలో ప్రజలకు అర్థమయ్యేరీతిలో కళాకారులు పాటలు, డాన్స్‌లు, నాటికల రూపంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ అధికారులతో పాటు బ్యాంక్ సిబ్బంది, పిఏసిఎస్ సిబ్బంది కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను రద్దు చేయాలి : ఎల్లం

మెదక్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చాలా రోజు తరువాత ఉపాధ్యాయుల బదిలీలు చేపడుతున్న సందర్భంలో తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల నుండి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సిద్ధిపేట, మెదక్ దగ్గర ప్రాంతాలకు అక్రమంగా బదిలీలు చేయడం జరుగుతుందని తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు ఆరోపించారు. గురువారం వారు మాట్లాడుతూ ఒక వైపు ప్రభుత్వం పారదర్శకంగా బదిలీలు చేయాలని చెప్తుండగానే మరోపక్క అక్రమంగా బదిలీలను చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటను విద్యాశాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రం అక్రమాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, 317 జీవో వల్ల ఉపాధ్యాయులు దిక్కులేని వారిగా మారారని, జీరో సర్వీసుతో వారికి బదిలీల్లో అవకాశం కల్పించాలని తపస్ మెదక్ జిల్లా డిమాండ్ చేస్తుందన్నారు. భాషా పండిట్లను, పీఈటీలను అప్‌గ్రేడ్ చేసి సీఎం మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తపస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, పాపన్నపేట, కొల్చారం ప్రధాన కార్యదర్శులు నరేందర్, శ్రీకాంత్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్షులు ఎల్లం

కేంద్రం ప్రవేశ పెట్టింది పొలిటికల్ పాలసీ బడ్జెట్

టిపిసిసి సభ్యుడు మామిళ్ల ఆంజనేయులు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 2023-24 బడ్జెట్ ఎన్నికల బడ్జెట్‌గా, పొలిటికల్ పాలసీ బడ్జెట్ గా ఉందని, సామాన్యుడికి ఎలాంటి ఉపయోగం లేని బడ్జెట్ అని, పేదోడిని మరింత పేదరికంలోకి ముంచే బడ్జెట్‌గా ఉందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ దేశంలో హైస్పీడ్‌తో పరుగెడుతున్న పెట్రోల్, డీజిల్, బంగారం, వెండి, నిత్యావసర వస్తువులను నియంత్రించడంలో ఈ ప్రభుత్వ బడ్జెట్ విఫలమైందన్నారు. సామాన్యులకు నిత్యం ఉపయోగపడే స్టీలు, సిమెంట్‌పై 28 శాతం జీఎస్టీ పెట్టడం సామాన్యులను నిలువు దోపిడీ చేయడమే అన్నారు. ఉద్యోగాలు కల్పించే విషయంలో నిరుద్యోగులకు నిరాశే మిగిల్చిందని, ఎలాంటి పురోగతి లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ బడ్జెట్ కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలు, ఎన్నికలు వచ్చే రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన బడ్జెట్ తప్ప తెలంగాణకు ఒరిగిందేమి లేదన్నారు. కొంతమంది ధనవంతులైన మిత్రులకు ఆదాయం చూపించే బడ్జెట్‌గా, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జిమ్మిక్కులు చేసే బడ్జెట్‌గా 2023-24 ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సార శ్యాంసుందర్, జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ సుఫీ ఖాదిరి తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు

దైవచింతనతో మానసిక ప్రశాంతత : మంత్రి సబితారెడ్డి

కందుకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

దైవచింతనద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని మానసిక ధృడత్వాన్ని పొందవచ్చని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీ వేంకటేశ్వర దేవాలయ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ... దైవానుగ్రహం వలన ప్రజలు సుఖశాంతులతో జీవనం సాగించాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతున్న దన్నారు. గూడూరు గ్రామంలో శ్రీవేంకటేశ్వర దేవాలయంలో జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలలో పాల్గోనడం ఆనందంగా ఉన్నదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం ప్రజలలో భక్తిభావం పెరుగుతుందన్నారు. ఫార్మారోడ్డునుండి గూడూరు గ్రామానికి వచ్చే ప్రధాన రోడ్డు అభివృద్ధికి రూ 1.60 కోట్ల రూపాయలు మంజూరి అయినాయని వారం రోజులలోగా పనులు ప్రారంబిం చడం జరుగుతుందన్నారు. గూడూరు గ్రామంలొ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని రోడ్డు పునరాభివృద్ధి వలన రవాణా సౌకర్యం మరింతగా మెరుగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, స్తానిక సర్పంచ్ శ్రీలత శ్రీహరి, ఎంపిటిసి లు యెల్లారెడ్డి, కాకి రాములు, ఇందిరా దేవేందర్, నాయకులు మురళీదర్‌రెడ్డి, చిర్రసాయిలు, మన్నె జయేందర్, లక్ష్మి నర్సింహ్మారెడ్డి, అనంద్, మేఘనాద్‌రెడ్డి, కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, లచ్చా నాయక్, దేవేందర్, గండునర్సింహ్మ, దశరత, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఒ సేవలు అభినందనీయం

కుల్కచర్ల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త;

మండల కేంద్రంలో తహసీల్దార్‌గా ప్రజలకు సేవలందిస్తున్న రమేష్ కుమార్‌కు ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమని రజక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి మోత్కూరి వెంకటేష్, గణేష్‌ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ విభా గంలో ఆయన చేసిన సేవకుగాను 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషకరమన్నారు. కుల్కచర్లలో విధులు నిర్వహిస్తున్న నాటినుండి సమయపాలన పాటిస్తూ నిరుపేద ప్రజలకు, రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు కొనసాగి స్తున్నారని వారు కొనియాడారు. సహచర ఉద్యోగులకు అండగా ఉంటూ మచ్చలేని తహసీల్దార్‌గా గుర్తింపు పొందారని మున్ముందు రైతులకు, విద్యార్థు లకు,ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు జి.ఆంజనేయులు,భరత్,కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ పట్ల సిపిఎం నిరసన

పరిగి ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో పరిగి బస్‌స్టాండ్ ముందు బడ్జెట్ పత్రా లు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం 45 లక్షల కోట్లతో అర్భాటంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో గ్రామీణ ఉపాధిహామి,ఆహార సబ్సిడి,రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీల పైన భారీ ఎత్తున కోత విధంచడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టికొట్టిందని ఆయన దుయ్యబట్టారు.గ్రామీణ ఉపాధి హామికి గత బడ్జెట్లో 89వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 60వేల కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించింది. 40శాతం పైగా నిధులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామి చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత నుంచి తప్పుకోవాలని చూడడం దేశంలో 15 కోట్ల కుటుంబాలను ఉపాధికి దూరం చేయడమే అవుతుందని అన్నారు.మోఢీ ప్రభుత్వ కుటిల బుద్ధికి నిదర్శనం విద్యా,వైద్య రంగాల పైన గతం కంటే నామాత్రంగా 2000కోట్లను అదనంగా కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైనటువంటి ఆలోచన గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ బహుళ జాతీ సంస్థలకు తాకట్టు పెట్టే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని తక్షణమే వీటి పైన పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి హబీబ్,బి. యాదగిరి, సత్తయ్య,రఘురామ్,శేఖర్,వెంకటయ్య,లాలయ్య, వెంకటేష్,రమేష్,పాల్గొన్నారు.

అన్నదాతల ఆత్మబంధువు ముఖ్యమంత్రి కెసిఆర్

మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

అన్నదాతల ఆత్మ బందువు ముఖ్యమంత్రి కేసిఆర్ అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు మంచిరెడ్డి(బంటి) కొనియాడారు.గురువవారం ప్రగతి నివేదన పాద యాత్ర 12వ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో పర్యటించారు.మందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.గ్రామలోని ప్రతి కాలనిలో పర్యటించి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ గ్రామంలోని సమస్యలు తెలుసుకోని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్ల వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.గ్రామ అభివృద్ధికి సుమారు రూ.7.90కోట్ల ఖర్చు చేసినట్లు చెప్పారు.గ్రామంలో డ్వాక్రా భవనం నిర్మించడానికి ఎమ్మెల్యే రూ.10లక్షలు కేటాయించాడని త్వరలో నిర్మాణాన్ని ప్రారంభిస్తామని అన్నారు.గ్రామంలో కోతుల బెడద ఉందని ప్రజలు తెలుపగానే కోతులను పట్టడానికి రూ.10వేలు ఇచ్చారు.గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రికేట్,వాలిబాల్ కిట్లను అందజేశారు. పాదయాత్రలో మార్కెట్‌కమిటి చైర్మన్ చంద్రయ్య,పార్టీ మండల అధ్యక్షులు చీరాలు రమేష్,ఎంపిటిసి అనితవెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, వెంకటేష్,తాళ్లపల్లిగూడ ఎంపిటిసి సుకన్య,ఎంపిపి నర్మదాలచ్చిరాం,ప్రధాన కార్యదర్శి బహుదూర్,ఏఎంసి డైరక్టర్లు జానీపీష,నాయకులు సికిందర్,రవి,యువజన విభాగం నాయకులు భద్రీనాథ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

యువతిని మోసం చేసిన యువకుడి అరెస్ట్

చౌడపూర్ ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : యువతి ఫిర్యాదుతో మోసం చేసిన యువకుడిని గురువారం నవాబ్ పేట్ పోలీసులు అరెస్టు చేశారు.హన్వాడ మండలానికి చెందిన గిరిజన మహిళ (19)ను పెళ్లి చేసుకుంటానని, ఉద్యో గం ఇప్పిస్తానని నమ్మబలికి,డబ్బులు,నగలు తిరిగి ఇవ్వకుండా ,శారీరకంగా వాడుకుని మోసం చేశాడని యువతి మండల పరిధిలోని చాకలిపల్లి గ్రామానికి చెందిన గొడుగు సత్యనారాయణపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.ఎస్ఐ పురషోత్తం తెలిపిన వివిరాల ప్రకారం...మండల పరిధిలోని చాకల్‌పల్లి గ్రామానికి చెందిన గొడుగు సత్యనారాయణ గిరిజన మహిళను గత కొన్ని నెలలుగా వెంటపడి ప్రేమ,ఉద్యోగం పేరుతో డబ్బు,బంగారం తీసుకున్నాడు.యువతి పెళ్లి చేసుకోమని అడిగితే యువతిని అసభ్యంగా కులం పేరుతో దూషించాడని,మోసం చేశాడని యువతి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని అన్నారు.

మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోడంగల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను, గురుకులాలను, అభివృద్ధికి నిధులను కేటాయిస్తుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మునిసిపల్ పరిధిలొనిరూ. 10 లక్షలతో ఈద్గా కంపౌండ్ వాల్, రూ.15లక్షలతోఈద్గా అభివృద్ధి, రూ.20 లక్షలతో ఆర్‌యంపిల సంక్షేమ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకం గా కృషిచేస్తోందని, కోరిన మేరకు నిధులను అందించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం రూ.1 కోటి 60 లక్షలు నిధుల మంజూరుతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మరో 2 కోట్లకు ప్రతిపాదనలు అందించినట్లు పేర్కొన్నారు. వచ్చే రంజాన్ నా టికి ఈద్గాలో అభివృద్ధి పనులు పూర్తి కాబడి వసుతుల నడుమ ప్రత్యేక ప్రార్థ నలకు సౌకర్యాలు ఏర్పడనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆర్‌యంపిల కోరిక మేరకు ఆర్‌యంపి సంక్షేమ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించ డంతో పాటురూ.20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని, అవసరం మేరకు మరి కొంత నిధులు అందించేందుకు కృషిచేయనున్నట్లు హామి ఇచ్చారు. మునిసిపల్ పరిధిలోని పాత కోడంగల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి, కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన కల్పించారు. అందత్వ నివారణే లక్ష్యంగా ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా రెండవ విడత కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రారం భించిందని, ప్రతి ఒక్కరు సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఆయా పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు ..నియోజకవర్గంలోని మద్దూర్ మండలం చిత్‌ల్‌దిండి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యాకర్తలు 20 మంది స్థానిక ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. స్థానిక రాఘవేంద్ర పంక్షన్‌హల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మెళన కార్య క్రమంలో కోడంగల్ మాజీ ఎమ్మెల్యే నందారం వెంకటయ్య మనుమడు నం దారం పవన్, ఉమ్మడి మహేష్ బిఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మధుసూధన్‌రావు, మైనార్టీ నాయకులు గౌసన్, గుల్షన్, చాం ద్‌పాష, యూసుఫ్, నవాజోద్దిన్, సలీం, మునీర్, పర్సాపూర్ సర్పంచ్ సయ్య ద్ అంజాద్, నాయకులు దానప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పూడూరులో ఘనంగా చండీయాగం

పూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

పూడూరు మండలకేంద్రంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పున: ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి.గ్రామంలోని సోమేశ్వరాలయం సమీపంలో జరుగుతున్న బొడ్రాయి పున: ప్రతిష్ఠ కార్యక్రమాల్లో భాగంగా రెండవరోజు గురువారం వేదపండితుల మంత్రోత్చరణల మధ్య చండీ మహాహోమము,హవాయితా దేవతపూజ,సుదర్శన హోమము,దాన్యాధివాసము,మహా అస్త్రతము, మాతృమూర్తులచే మహాకుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పాల్గొని కార్యక్రమాల నిర్వాహణ కోసం తనవంతు సహాకారంగా రూ.50వేలు అందజేశారు.ఎంపిపి మల్లేశం, స్థానిక సర్పంచ్ నవ్యా నర్సింహ్మారెడ్డి,ఉపసర్పంచ్ టి రాజేందర్, జడ్పీటిసి మేఘమాలగుప్తా,మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మ్రొక్కులు తీర్చుకోగా,పలు గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు నిర్వహించారు.బొడ్రాయి ప్రతిష్ఠ కార్యనిర్వాహణ కమిటీ అద్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మల్లేశం, మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,దేవనోనిగూడ సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్నయాదవ్, నాయకులు దయాకర్ సిహెచ్ నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.శుక్రవారం యంత్రప్రతిష్ఠ,బోనాల కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

పంచాయతీ బిల్ కలెక్టర్ వద్దంటూ ఫిర్యాదు

మేడ్చల్, ఫిబ్రవరి 2. ప్రభాతవార్త :

మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామ పంచాయతీ బిల్‌కలెక్టర్ తిరుఅ తిరెడ్డి వద్దంటూ ఆ గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో పలు సమస్యలను అధికారులకు తెలియజేసిన అనంతరం బిల్‌కలెక్టర్‌పై ఫిర్యాదు చేశారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఉంటు న్న బిల్‌కలెక్టర్‌పై వచ్చిన ఫిర్యాదుకు డీపీఓ ఇటీవల చర్యలు తీసుకోవాలని తెలియజేశారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతనిని విధుల నుండి తొలగించినా తిరిగి తీసుకోవడానికి ప్రణాళికలు జరుగుతున్నట్లు తెలిసిం దని, అతనిని ఎట్టి పరిస్థితిలో మా గ్రామ పంచాయతీలో పని చేయకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శ్రీనివాస్, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నూతన కోర్సులు

కొడంగల్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలల్లో కొత్త కోర్సులు ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు కళాశాల ఉన్నత విద్యావిభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డిఎస్ఆర్ రాజేందర్‌సింగ్ అన్నారు.గురువారం నాడు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 132 ప్రభుత్వ డాగ్రీ కళాశాలలు ఉన్నాయని,అందులో 11 కాలేజీలు స్వయంప్రతిపత్తి కలిగి ఉన్నాయని చెపారు.గతంలో ఎన్నడులేని విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 50 రకాల కంబినేషన్ కోర్సులను ప్రవేశపె ట్టినట్లు వారు తెలిపారు.గత 5సంవత్సరాల నుండి ఉన్నత విద్యాశాఖ కమీష నర్ నవీన్ మిట్టల్ సారథ్యంలోప్రభుత్వ విద్యా బలేపేతం అయిందన్నారు. 50వేల మంది విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్నరని వారికి డిగ్రీలో డైరీ టెక్నాలజీ,సెరీకల్చర్,మైక్రో బయాలజీ,బీఎస్సి కంప్యూటర్,బీకాం కంప్యూటర్,బీబీఏ గేమింగ్,హనర్స్,మిషన్ లర్నింగ్,డాటా సైన్స్,తదితర కోర్సులను ప్రవేశపెట్టి గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యాను ఉచితంగా అందిస్తున్నట్లు అయన తెలిపారు.సంపాదించు చదువు అనే ప్రతిపాదికన రాష్ట్రంలో నాలుగు కళాశాలల్లో వినూత్న విద్యాను ప్రయోగాత్మాకంగా ప్రవేశపెట్టినట్లు చెప్పారు.52 ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు జరిపినట్లు అయన చెప్పారు. హైదరాబా ద్,వరంగల్,నిజామాబాద్‌లోని 4 కళాశాలలకు ఈ ఆవకాశం కల్పించినట్లు తెలిపారు.ఈ కాళాశాలల్లో చదివే విద్యార్థులు మూడు రోజులు కాలేజీ,మూడు రోజులు కంపెనీ డ్యూటీ చేయాల్సి ఉంటుందన్నారు.హైదరాబాద్‌లోని సిటీ కాలే జీలో ఎమ్మేస్సీ స్టటిస్టిక్స్ కోర్సును ప్రవేశపెట్టినట్లు చెప్పారు.అవగాహన కార్యక్ర మాలు నపిర్వహించి విద్యార్థులను చైతన్యంచేస్తున్నట్లు తెలిపారు.



ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందజేస్తున్న భ

ఆరెపల్లిలోని 8,9వ వార్డులకు శ్మశానవాటికలను నిర్మించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ప్రజలు

ఆరెపల్లిలో శ్మశానవాటికలు నిర్మించండి

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : వానాకాలంలో అరిగోస పడ్తున్నాం..కట్టె కాలేవరకు యమయాతన చెందాల్సిన పరిస్థితి మాది అంటూ ఆరెపల్లికి చెందిన ఎనిమిది, తొమ్మిదవవార్డు ప్రజలు తమ గోడును వెళ్లబోసుకుంటూ హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ప్రజలు వినతి పత్రం సమర్పించి తమ పల్లెకు సత్వరమే శ్మశానవాటికలు పల్లెచెరువు సమీపాన నిర్మించాలని వేడుకుంటున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఆరె పల్లి వార్డులో శ్మశానవాటికలు అందుబాటులో లేకపోవడంవల్ల పల్లెచెరువు మత్తడిలోనే శవాలను దహనం చేయల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పల్లెచెరువు సమీపంలో వైకుంఠధామాలను ఏర్పాటు చేసిన పక్షంలో ఇక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో ఎనిమిదవవార్డు కౌన్సిలర్ మ్యాదర బోయిన వేణుయాదవ్, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ మ్యాదరబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రజలు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : కంటివెలుగు శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మూడవ వార్డు పరిధిలో నెలకొల్పిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కోమటి స్వర్ణలత సత్య నారాయణ, కమిషనర్ సుంకె రాజమల్లయ్య, వైద్యఅధికారులు, ఆశా వర్కర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు కంటి పరీక్షలు...

హుస్నాబాద్ గోదాంగడ్డ వద్ద నెలకొల్పిన కంటివెలుగు శిబిరంలో ఏసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరణ్ నేతృత్వంలో హుస్నాబాద్ సర్కిల్ పోలీసులు హాజరై పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ కుమార్ మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ పాల్గొన్నారు.

కంటి సమస్యలు తొలగించడానికే కంటి వెలుగు



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ వరల కవితసురేష్

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : పేదల కంటి సమస్యలను తొలిగించడానికే ప్రభుత్వం కంటివెలుగు శిబిరాలను నిర్వహిస్తుందని 8వ వార్డు కౌన్సిలర్ వరల కవితసురేష్ అన్నారు. గురువారం కమిషనర్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు కౌన్సిలర్ కవితసురేష్ కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కవితసురేష్ మాట్లాడుతూ అంధత్వాన్ని నివారించడానికి ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం అద్దాలు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. అలాగే కమిషనర్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజులు 9,23,32,43వ వార్డులోని కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిం చారు. కార్యక్రమంలో అయా వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో మండలాభివృద్ధి

సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

బెజ్జంకి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చొరవ, సహకారంతోనే మండలం అభివృద్ధి చెందుతుందని జడ్పీటిసి కనగండ్ల కవిత అన్నారు. గురువారం గూడెం గ్రామంలో రూ.20 లక్షల ఎన్ఆర్‌జిఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ ద్యావ రాజశ్రీతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, నాయకులు లింగాల లక్ష్మణ్,కనగండ్ల తిరుపతి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గడెల్లి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తా

కల్వకుంట్ల వంశీధర్‌రావు

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : సిద్దిపేట పట్టణంలోని మార్కండేయ దేవాలయ పద్మశాలి సమాజం 60వ వార్షికోత్సవానికి సిఎం కెసిఆర్ సోదరుడు కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు గురువారం పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పద్మశాలి సమాజ అభివృద్ధి కోసం రూ. లక్ష విరాళంగా అందించారు. భవిష్యత్‌లో దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సమాజ అధ్యక్షులు కాముని రాజేశం, శ్రీ సాయి అసోసియేషన్ యూత్ అధ్యక్షులు జవున రమేష్, పెంటం శ్రీకాంత్, గౌరీ శంకర్‌గౌడ్, సురేందర్‌గౌడ్, కొండలవాడి సతీష్, సురేష్, లాల్ యూత్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీ సాయి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జవున రమేష్ కల్వకుంట్ల వంశీధర్‌రావును సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

రూ.లక్ష విరాళం అందిస్తున్న వంశీధర్‌రావు

యజ్ఞంలా కొనసాగుతున్న 'కంటి వెలుగు'

-రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

వర్గల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగుకార్యక్రమం యజ్ఞంలా కొనసాగుతుందని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం అవుసులోనిపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 వేలకుపైగా గ్రామాలతోపాటు మున్సిపల్, పట్టణాల్లో కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే వారిలో ఎవరికైనా ఆపరేషన్లు అవసరమైతే అధికారులు, వైద్యులు వారికి కంటి వెలుగు పథకంకింద ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమం చాలాగొప్పదని జాతీయ పార్టీల నాయకులు, నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రశంసించినట్లు ఆయన పేర్కొన్నారు. వైద్యులు, ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్‌పార్టీ నాయకులు గ్రామాల్లో ప్రజలు ఎవరైనా కంటి సమస్యతో బాధపడే వారికి కంటి పరీక్షలు చేయించుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని ప్రతాప్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లతారమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాలరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పూదరి యాదగిరిగౌడ్, స్థానిక సర్పంచ్ కర్ణాకర్, ఉపసర్పంచ్ యాదయ్య, ఎంపిటిసి గుర్రాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

మంత్రి ఎర్రబెల్లిని సన్మానిస్తున్న దృశ్యం

మంత్రిని కలిసిన బేగంపేట సర్పంచ్

మిరుదొడ్డి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును బేగంపేట సర్పంచ్ పోతరం అనసూయ ప్రతాప్, గుర్రాలపల్లి ఉప సర్పంచ్ రవి, ఆత్మకమిటీ డైరెక్టర్ కడవెర్గు రమేష్ భూంపల్లి నుంచి గుర్రాలపల్లికి, గుర్రాలపల్లి నుంచి బేగంపేటకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని గురువారం కలిశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లిని వారు శాలువతో సత్కరించారు.

ఏదుల్లాపూర్ దర్గాలో ఎంపిపి దంపతుల ప్రత్యేక ప్రార్థనలు

చాదర్ సమర్పిస్తున్న కల్లూరి కీర్తన హనుమంతరావు దంపతులు

మెదక్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త: శివ్వంపేట మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో ఏదుల్లా ఉస్సేనిషా దర్గాలో గురువారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, ఏదుల్లాపూర్ సర్పంచి కల్లూరి కీర్తనహనుమంతరావు దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చాదర్ పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హుస్సేనిషా దర్గాలో నిర్వహించిన ప్రత్యేకప్రార్థనల్లో శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏదుల్లాపూర్ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు మాట్లాడుతూ అల్లా దయతో రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసచారి, ఉప తహశీల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిషన్, కల్లూరి ముత్యాలు పటేల్, రాణమ్మ దంపతులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవ రెడ్డి, సర్పంచులు బాలమణి నరేందర్, బాబురావు, మాజీ సర్పంచి సునంద రెడ్డి, మాజీ ఉపసర్పంచి యాదిరెడ్డి, గేమ్‌సింగ్, గన్యానాయక్, కిషన్ నాయక్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర భట్టాచార్య, మైనార్టీ నాయకులు బాబుమియా, గౌస్‌పాషా, సాధక్ అలీ, హైదర్ అలీ, మహమ్మద్ యూసుఫ్, నాయీమ్, గఫార్, వహీమ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట నుంచి శ్రీశైలం వరకు శివస్వాముల పాదయాత్ర

మెదక్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: 41 రోజులుగా నియమ నిష్టలతో శివ దీక్ష తీసుకున్న శివ స్వాములు మండల కేంద్రమైన శివ్వంపేట శివాలయ సన్నిధానంలో స్వామి వారికి ప్రతి రోజు దూపదీప నైవేద్యాలతో, అభిషేకాలతో అలంకరణలతో, బిల్వదాలతో, పంచామృతాలతో పార్వతి పరమేశ్వరులకు అభిషేకాలు నిర్వహించారు. సంధ్యా సాయంకాల సమయాల్లో ప్రతినిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలాధారణ చేసిన రోజునే శివ్వంపేట నుండి గురువారం శ్రీశైలం వరకు పాదయాత్రగా వెళ్లాలని నిర్ణయించుకున్న శివ స్వాములు ఈ మేరకు వారి మండల కాల దీక్ష పూర్తికావడంతో స్థానిక శివాలయంలో మహా దేవునికి ప్రత్యేక పూజలు చేసి గురుస్వామి కొడకంచి గణేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇరుముడి కట్టించుకొని పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి గణేష్‌గౌడ్ తమ్ముడు స్వర్గీయ హరిబాబు గౌడ్ జ్ఞాపకార్థం స్వాములతో పాటు భక్తులందరికీ అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. శ్రీశైలంకు పాదయాత్రగా తరలి వెళ్లిన వారిలో కడకంచి గణేష్‌గౌడ్, మీనాజిపేట కుమార్, ఆకుల కాశీ, దేవేందర్‌గౌడ్, ఇసుగారి నర్సింలు, రాజు, సాయిరాంగౌడ్, వంశీ, లల్లు తదితరులు ఉన్నారు.

హలో మాదిగ.. చలో కలెక్టరేట్

-నేడు కలెక్టరేట్ ఎదుట దండోరా ధర్నా

కొల్చారం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 3వ తేదీన శుక్రవారం మెదక్ కలెక్టరేట్ ముందు దండోరా ధర్నా చేపట్టడం జరుగుతుందని ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనాభా దామాషా ప్రకారం దళిత బంధు ఇవ్వాలని కలెక్టరేట్ వద్ద జరిగే దండోరా ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

దుబ్బాక అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి : దేవరాజు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామానికి ఎన్ఆర్‌జీఎస్ పథకంలో భాగంగా గ్రామంలోని సీసీ రోడ్డు, మురికి కాల్వల నిర్మాణాలకు ఒక్కో గ్రామానికి రూ.10 లక్షలు కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించడం హర్షణీయమని మిరుదొడ్డి మండల బిజెపి అధ్యక్షులు దేవరాజు అన్నారు. ఉమ్మడి మిరుదొడ్డి మండలానికి చెందిన 20 గ్రామాలకు ఊరురికి రూ.10 లక్షల చొప్పున రూ.2 కోట్లు గ్రామాల అభివృద్ధికి మంజూరయ్యాయని తెలిపారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పక్క నియోజకవర్గాలకు పోటీగా దుబ్బాక అభివృద్ధి శరవేగంగా పోటీ పడుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రోశయ్య మల్లేశం, అమర్, కమ్మరి స్వామి, నారాయణరెడ్డి, సంజీవ్, గిరీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త: మండల పరిధిలోని కోలపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహప్రతిష్ట కార్యక్రమాలు బుధవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు గురువారం ఆలయంలో బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య గణపతి హోమం, పుణ్యవచన అఖండ దీపాస్థాపన, జలాధివాసం, హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం పలు కార్యక్రమాలతో పాటు శనివారం పునర్నిర్మిత హనుమాన్ ఆలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టతో పాటు నవగ్రహ, శివ పంచాయతన ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు పొందాలని నిర్వాహకులు కోరారు.

పోచమ్మ కుటుంబానికి మహేష్‌గుప్త ఆర్థిక సహాయం

మెదక్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త: శివ్వంపేట మండలంలోని చంది గ్రామానికి చెందిన దానిగాని పోచమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త గురువారం బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ తన స్వంత డబ్బులను 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ ఉప సర్పంచి బంగారిగాని ఎల్లం, గ్రామ కమిటీ అధ్యక్షులు పుల్లగొర్ల ముత్యంరెడ్డిల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను కూడా జెడ్పీటీసీ మహేష్‌గుప్త పంపించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి మాట్లాడుతూ చంది గ్రామాభివృద్ధికి తన స్వంత డబ్బులతో సహకరిస్తూ బాధిత కుటుంబాలకు ఆపద వచ్చిందంటే నేనున్నానంటూ భరోసా ఇచ్చే మహేష్‌గుప్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటన్నగారి నవీన్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

నర్సాపూర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: చోరీలకు పాల్పడిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరిలించినట్లు సిఐ షేక్ లాల్ మధార్ తెలిపారు. గురువారం నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గంగరాజుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మంగాపూర్ గ్రామానికి చెందిన ఎండి హుస్సెన్(23) జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా గతంలో సైతం దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ఈ మేరకు అతని నుండి 80 తులాల వెండి, దొంగతనాలకు ఉపయోగించిన బైకు ను స్వాదీన పరచుకున్నట్లు తెలిపారు. ఈమేరకు నిందితుడుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరిలించినట్లు సిఐ షేక్ లాలన మదార్ తెలిపారు.

ప్రజల సమస్యలు ఎత్తి చూపడానికే పాదయాత్ర : శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని ఎత్తి చూపడానికే పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హత్ సే హాథ్ జోడో పాదయాత్రలో భాగంగా గురువారం మండల పరిధిలోని బండారుపల్లి, మెట్టు, ఘనపురం గ్రామాలలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హత్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమవుతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రం దేశానికే అదర్శంగా నిలుస్తుందని గొప్పలుచెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులకు రుణ మాఫీ లేదు పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు లేవన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నేటీకి కూడా న్యాయం చేయడం లేదన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు సైతం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పాదయాత్రలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గాంధారి నరేందర్‌రెడ్డి, పూజల హరికృష్ణ, అక్కం స్వామి, విజయ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రెపాక తిరుపతి, వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, విజయ పాల్‌రెడ్డి, శ్రీనాకర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

ఆర్ఎస్ ప్రవీణ్‌పై ఎమ్మెల్యే బాలరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి : అమరేందర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : బహుజనసమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన అనుచితవ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పార్నంది అమరేందర్ డిమాండ్ చేశారు.ప్రవీణ్‌కుమార్‌కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఇటీవల బిజెపి స్కామ్‌లో దొరికి పోయిన గువ్వల బాలరాజు నోటికి వచ్చినట్లు అవాకులు చెవాకులు పేల్చడాన్ని అమరేందర్ తప్పుపట్టారు.బాలరాజు తక్షణమే క్షమాపణలు చెప్పని పక్షంలో తెలంగాణలో తిరగకుండా లడ్డుకుంటామని హెచ్చరించారు.

పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్

కొమురవెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : సిఎం రిలిఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. కొమురవెల్లికి చెందిన మేడికుంట కవితకు సిఎం సహాయ నిధి కింద మంజూరు వచ్చిన రూ.35 వేల చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పార్టీలకు అతీతంగా సిఎం రిలిఫ్ ఫండ్ అందించడం జరుగుతుందన్నారు. సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరు చేయించిన మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే యాదగిరిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గజ్జె మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మ సాక్షిగా కాంగ్రెస్‌కు మంచిరోజులు

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ కూన విశ్వతేజపటేల్

హుస్నాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధినేత ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టనున్న 600 కిలోమీటర్ల పాదయాత్రతో సమ్మక్క సారలమ్మ సాక్షిగా మంచిరోజులు రాబోతున్నాయని హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కూన విశ్వతేజ పటేల్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుండి ములుగు జిల్లాలోని ఆడవిబిడ్డల హక్కుల కోసం ఆఖరి ఊపిరి వరకు పోరాడిన వీరవనితల సాక్షిగా రేవంత్‌రెడ్డి తొలి అడుగును వేస్తున్నారని విశ్వతేజ అన్నారు. ప్రతీ గడపడగపకు చేరకుంటూ రేవంత్ పాదయాత్ర మొదటివిడతలో 600 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తారని విశ్వతేజ అన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

మోదీకి ఓఈరాభిషేకం చేస్తున్న హుస్నాబాద్ విశ్వకర్మలు

హుస్నాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : పార్లమెంట్‌లో 2023-24 బడ్జెట్‌లో కులవృత్తులను ఆదరించేందుకు ప్రవేశపెట్టిన 81కోట్ల రూపాయల నిధిని సమకూరుస్తూ బడ్జెట్‌పై హుస్నాబాద్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్రమోదీకి క్షీరాషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక విశ్వకర్మ సంఘం నాయకులు కందారపు రమేశాచార్యులు, ఎగ్గోజు చంద్రమౌళి, పోలోజు రవింద్రాచారి, పోలోజు సదానందం, బిజెపి నాయకులు గొల్లపల్లి వీరాచారి, కర్ణకంటి నరేష్‌చారి, ఉప్పుల వెంకట్రాజం, కందుకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : ఉన్నత విద్య చదువలనుకున్న విద్యార్థికి అర్థిక ఇబ్బంది తలెత్తడంతో సిద్దిపేటకు చెందిన సముద్రాల చారిటబుల్ ట్రస్టు గురువారం ఆర్థిక సహాయం అందించింది. గజ్వేల్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన అర్చన గుజరాత్ రాష్ట్రంలో ఎన్ఎఫ్ఎస్‌యూలో ఇంటిగ్రేటెడ్ బీటెక్ సైబర్ క్రైం కోర్సులో రెండో సంవత్సరం చదువుతుంది. ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌ను యూనివర్సిటీ అనుమతించలేదు. దీంతో అర్చనకు సంవత్సరానికి కాలేజీ ఫీజు చెల్లించలేని స్థితిలో ఉండడంతో సిద్దిపేటకు చెందిన సముద్రాల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, ప్రముఖ అర్థోపెడిక్ వైద్యులు శ్రీనివాస్ విషయం తెలుసుకొని రూ.10 వేల అర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం లేదా దాతలు ముందుకొచ్చి తన కూతురు ఉన్నత చదువు కోసం సహాయం చేయాలని తల్లి కోరినట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. తన చదువు కోసం అర్థిక సహాయం అందించిన సముద్రాల ట్రస్టుకు అర్చన కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

కొహేడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని సర్పంచ్ గాజుల రమేష్ అన్నారు. మండల పరిధిలోని కూరెళ్ల

పంటలను పరిశీలించిన అధికారులు

సిర్గాపూర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామ శివారులోని వరి పంట పొలాలను మండల విస్తీర్ణ అధికారి సతీష్ పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని మార్డి గ్రామశివారులోని పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు పంటలకు తగిన మోతాదులో మందుల వాడుకోవాలని సూచిం చారు. ఎక్కువగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలో తేమ దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు నాటిన 15 నుంచి 20 రోజుల మధ్యలో మొగి పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4 జీ గుళికలు 8 కిలోలు ఎకరానికి ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసు కోవాలి. తద్వారా దశలో ఎక్కువగా నష్టపరిచినట్లయితే క్వినాల్ ఫాస్ 400 మి.లీ. లేదా ప్రొపెనోఫాస్ 400 మి.లీ.ఒక ఎకరానికి పిచికా రి చేయాలి. వరిలో బ్యాక్టీరియల్ ఆకుఎండు తెగులుకు 13; 045 1 కెజీ ఎకరానికి కార్బెండిజేం, మాంకోజేబ్ 250 గ్రాములు 1 ఎకరానికి ప్లాంటోమైసిన్ 200 గ్రాములు ఎకఎకరాకు చొప్పున నీటిలో కలిపి వాడాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

లేగదూడలకు బ్రూస్‌లో వ్యాక్సిన్

చౌటకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: మండలంలోని కొర్పోట్ గ్రామంలో గురువారం లేగదూడలకు బ్రూస్‌లో వ్యాక్సిన్‌లు వేశారు. మూడు నెలలు నిండిన లేగ దూడలకు టీకాలు వేసి బ్యాచ్‌లను అతికించామని పశువైద్యా ధికారి దీపం పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రతి మేక, గొర్రెలకు వేద రోగ నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని రైతులు పవువైద్య శాలకు చేరుకుని టీకాలు వేయించుకుని మూగజీవాలు ఆరోగ్యంగా ఉం డేలా చూసుకోవాలని దీపం వివరించారు. కార్యక్రమంలో గోపాల మిత్ర శంకర్, ఓఎస్ నర్సింలు, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ ముకుంద, వార్డు సభ్యులు మోహన్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిద్దాం.. పంట దిగుబడులు పెంచుకుందాం

లింగంపల్లి గ్రామస్థులకు ఏడిఎ అరుణ సూచన

రైతులకు సూచనలు చేస్తున్న అరుణ

పుల్కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: రైతులు పంట సాగులో జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించుకునే అవకాశం ఉంటుందని వ్యవ సాయ సంచాలకులు అరుణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో రైతులు పండిస్తున్న వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఏడిఎ అరుణ వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. నారుమడిలో గులికలు వేయకపోతే పక్షం రోజుల్లో లేదా పంట పిలక దశలో ఉండగా ఎకరాకు 3 గ్రాముల కార్బోఫురాన్‌కు 10 కిలోల గుళికలు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.4 గ్రాము లు వేయాలన్నారు. పంట లారా దశలో ఉన్నప్పుడు క్రినాల్‌ఫాస్ 2 మిల్లీ లీటర్లు ప్రొఫెనోఫాస్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటిలో కలిపి లేదా కార్బాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలలని ఏడిఎ అరుణ వివరించారు. రైతులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు, సమస్య లను అరుణ నివృతి పర్చారు. రైతులు మొగులయ్య, నర్సింలు, సంతోష్, చార్తరావు, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

కో ఆపరేటివ్ టిఎన్‌జిఓ సంఘం డైరీ ఆవిష్కరణ

సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి ,ప్రభాతవార్త:

తెలంగాణ కో ఆపరేటివ్ నాన్ గజిటెడ్ టిఎన్‌జిఓస్ సంగారెడ్డిజిల్లా నూ తన సంవత్సరం డైరీని జిల్లా సహకార అధికారి తుమ్మల ప్రసాద్ గురు వారం సంగారెడ్డిలోని కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈకార్య క్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.అంజనేయులు,కార్యాదర్శి ఆర్. నవీన్ కుమార్, సహకార ఉద్యోగుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, ఉద్యోగులు జిల్లా సహకార అధికారి తుమ్మల ప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- త్వరలో గ్రంథాలయానికి నూతన భవనం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విజ్ఞాన సముపార్జన కోసం గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధి లోని శాఖ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు. గురువారం జిల్లా గ్రంథాలయానికి సంస్థ చైర్మన్ నరహరిరెడ్డితో కలిసి గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లు విడుదల అవుతున్నాయని, ఇందుకు అనుగుణంగా నిరుద్యో గుల కోసం పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతోందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజ లను మేలుకొలిపి, జాగృతజ్యోతులుగా, సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, సాంఘిక ఉద్యమాలకు వ్యూహ నిర్మాణ స్థావరాలుగా గ్రంథాలయాలు దేదీప్యమానంగా వెలుగొందాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధు లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, సీని యర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశంలో డేటా ఉపయోగించుకుని వ్యాపారాలకు అవకాశం

అమెజాన్‌కంపెనీ అయిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎడబ్ల్యూఎస్ ఒక కొత్త పరిశీధన నివేదిక నుంచి ఫలితాలు విడుదల చేసింది. ఇది భారత దేశం లోని డేటా శక్తిని ఉపయోగించుకునే సంస్థలు తమ వృద్ధిని పెంచు కోగల వని చూపిస్తుంది. వార్షిక వ్యాపార ఆధాయం సగటున 13.6 శాతం పెద్ద సంస్థలకోసం ఇది అదనపు వార్షిక ఆదాయంలో రూ.7.451 మిలియన్లకు సమానం.

కియాకు ప్రశంసలు

దేశంలోనే అతివేగంగా పెరుగుతున్న కారుతయారీదారులలో ఒకటి కియా ఇండియా, ఇండియన్ కార్‌ఆఫ్‌ది ఇయర్ 2023లో గొప్ప విజయాలు సాధించింది. ఇండియన్ కార్ ఆఫ్‌ది ఇయన్‌గా కియా కారెన్స్ కు గౌర వం దక్కింది. కియా ఈవీ6గ్రీన్ కార్ అవార్డు ఇండియన్ కార్ ఆఫ్‌ది ఇయర్ ద్వారా గెలుచుకుంది. దీనితో ఒకే సంవత్సరంలో రెండు ఇండి యన్ కార్ ఆఫ్‌ది ఇయర్ అవార్డ్స్ గెలుపొందిన మొదటి బ్రాండ్‌గా కియా గుర్తింపు పొందింది.

జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించండి

పిఐయూ మేనేజర్‌కు శివంపేట గ్రామస్థుల వినతి

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: సంగారెడ్డి, నాందేడ్-అకోలా జాతీయ రహదారి 161పై ఫ్లైఓవర్ వంతెనను నిర్మించాలని జిల్లాలోని శివంపేట గ్రామస్థులు జాతీయ రహదారుల కార్యాలయ మేనేజర్ నాగార్జునకు వినతి పత్రం అందచేశారు. గురువారం శివపేట గ్రామస్థులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కార్యాల యానికి గ్రామస్థులు చేరుకుని కార్యాలయ మేనేజర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ జాతీయ రహదారి 161పై శివంపేట గ్రామ శివంపేట గ్రామ శివారులో సర్వే నంబర్ 495లో పాండురంగ కమాన్ దగ్గర ఫ్లైఓవర్‌ను నిర్మించాలని, కమాన్ దగ్గర వెంకట కిష్టాపూర్, వెండికోల్, లింగంపల్లి, చక్రియాల్ గ్రామాలకు వెళ్లే ప్రజలు బస్సులు, వాహనాలు దిగి రోడ్డు దాటాల్సి ఉంటుందన్నారు. జాతీయ రహదారిపై తరుచూ వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయని, ప్రజలు రోడ్డు దాటే క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారాలు ఉంటాయని, ఫలితంగా ప్రజల నిండు ప్రాణాలు హరీమనే అవ కాశాలు ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 945లో పాండురంగ



పిఐయూ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శివంపేట గ్రామస్థులు

కమాన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని గ్రామస్థులు పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజల సౌకర్యార్థం ఫ్లైఓవర్‌ను నిర్మిం చాలని వారు డిమాండ్ చేశారు. బహుదూరం నుంచి కార్యాల యానికి చేరుకున్నా జిల్లా కలెక్టర్ ను, జాతీయ రహదారుల కార్యాలయ పిడిని కలుసుకునే అవకాశం లేకపోవడంతో గ్రామస్థులు నిరాశ చెందుతూ తమ గ్రామాలకు పయనమయ్యారు.

టోల్ ప్లాజాలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

టోల్‌ప్లాజా వద్ద ధర్నా చేస్తున్న వాహన దారులు

చౌటకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని తార్లా న్‌పల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి (అకోలా నాందేడ్ 161పై నిర్మించిన టో ల్ ప్లజాలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాల ప్రజలు గురువారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. టోల్ ప్లజా నిర్మాణ సమయంలో ప్లజాకు 20కిలో మీటర్ల దూరంలో గల గ్రామాల వాహన దారులకు ఎలాంటి రుసుములు వసూలు చేయమని అధికారులు హామి చేసినట్లు గుర్తు చేశారు. అధికారుల హామీలను గాలికొదిలేసి నాలుగు చక్రాల వాహనాలకు నెలకు 350 రూపాయలు చెల్లించాలంటూ టోల్ ప్లజా యాజమాన్యం యాజ మాన్యం ఆదేశాలు జారీ చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. జాతీయ రహదారి నిర్మాణానికి తమ విలువైన సారవంతమైన భూములను కోల్పోయామని, భూములు కోల్పోయిన తమ వద్దనే రుసుములు వసూలు చేయడం సరికాదని హెచ్చరించారు. సుల్తాన్‌పూర్, తార్లాన్‌పల్లి, చక్రియాల్ గ్రామాల వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని నిర్మిం చాలని వారు డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకు టోల్ ప్లజాలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆయా గ్రామాల ప్రజలు టోల్ ప్లజా వద్ద ధర్నా చేస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని టోల్ ప్లజా బాధ్యులకు సూచించారు. ప్రజలు సైతం ప్లజా బాధ్యులకు వినతి పత్రం అందచే శారు. సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాకలు పూను కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పల్లె సంజీవయ్య, పా ర్కుల రాంరెడ్డి, అందోలు కృష్ణ, మల్లికార్జున్‌గౌడ్, ఉమ్మడి పుల్కల్ మండల సర్పం చులు ఫోరం అధ్యక్షులు కృష్ణారెడ్డి, కోర్పోల్ ఉప సర్పంచ్ ముకుందం ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ట్రైడెంట్ ముందు ఎస్ఐతో వాగ్వివ్వానానికి దిగిన రాములు

ట్రైడెంట్ ముందు కొనసాగుతున్న కార్మికుల ఆందోళన

-ఎస్ఐతో కార్మిక సంఘం అధ్యక్షులు రాములు వాగ్వివాదం

జహీరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారం ముందు తమ డిమాండ్‌ల సాధన కొరకు కర్మాగారం కార్మికులు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం కార్మాగారం గేటు ముందు కొనసాగుతోంది. గురువారం సైతం కార్మికులు ఆందోళనకు పూనుకోవడం, నిరసన కార్యక్రమానికి కార్మిక సంఘం అధ్యక్షులు యంజి రాములు హాజరవడంతో కార్మికు లు కర్మాగారం నుంచి బయటకు పోయే మొలసిస్, చక్కరలోడ్ లారీలను కార్మి కులు అడ్డుకున్నారు. తమకు రావాల్సిన 2 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించి మీరు వ్యాపారాలు చేసుకోవాలని కార్మికులు తేల్చి చెప్పడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న జహీరాబాద్ రూరల్ ఎస్ఐ పరమేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలను బయటకు పోయేలా సహకరించాలని సూచించినా వినకపోవడంతో పరిస్తితి ఉద్రిక్తంగా మారింది. కార్మిక సంఘం అధ్యక్షులు యంజి రాములుతో ఎస్ఐ వాగ్వివాదానికి దిగారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పట్నం మాణిక్యం

తునికిల్ల తండాలో క్రికెట్ టోర్నీ షురూ

కంది, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: మండలంలోని తునికిల్ల తండాలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టౌర్నమెంట్ షురూ అయింది. సంత్‌సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా తునికిల్ల తండాలో క్రికెట్ టౌర్నమెం ట్‌ను ప్రారంభించినట్లు డిసిసిబ ఉమ్మడి మెదకన జిల్లా వైస్ చైర్మన్ పట్నం మా ణి క్యం పేర్కొన్నారు. క్రడీల్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని, క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్పన శ్రీనివాస్ చౌవాన్, టోర్నీ ఆర్గనైజర్ అనిల్ రాథోడ్, ఎంపిటిసి సభ్యులు అమర్ సింగ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, వైఎస్ ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రేమనందం, శేఖర్, ఐసి మోహన్, యువ నాయకులు పట్నం రవితేజ, పిఎంకే సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీలో అవిశ్వాసం అలజడి

రెండువర్గాలుగా అధికారపార్టీ సభ్యులు!
సంగారెడ్డిలో వేడెక్కుతున్న రాజకీయాలు

సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి 2 ,ప్రభాతవార్త:

మున్సిపాలిటీలలో మూడు సంవత్సరాలు పూర్తి కావడంతో ప్రస్తుత చైర్మెన్లపై అవి శ్వాస తీర్మానాలు పెట్టడానికి వీలుకలుగడంతో,జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సి పాలిటిలో చైర్మేన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి, సొంతపార్టీ కౌన్సిలర్‌లే పావు లు కదుపుతున్నారు. ప్రస్తుత చైర్మేన్ బోంగుల విజయలక్ష్మిరవిపై ఆవిశ్వాస తీర్మా నం ప్రవేశపెట్టడానికి అవసరమైన కసరత్తు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఇప్ప టికే ఆవిశ్వాస తీర్మానం పెట్టడానికి నిర్ణయించుకొని ప్రయత్నాలు చేస్తున్న నాయ కులు, ఆవిశ్వాస తీర్మానంకు ఆవసరమైన సభ్యుల మద్దతు కూడకట్టడానికి ప్రయ త్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆవిశ్వాస తీర్మానం పెట్టడానికి ముందుగా,జిల్లా కటెక్టర్‌కు దానికి సంబందించిన ఆవిశ్వాస వినతిని సమర్పించాల్సి ఉంటుంది. విన తి పత్రం కనీసం యాభైశాతానికిపైగా సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. ఆవి శ్వాస తీర్మానంకు అవసరమైన సభ్యుల మద్దతు కూడగట్టే ప్రయత్నాలలో సదరు కౌన్సిలర్లు ఉన్నట్టు తెలిసింది. సంగారెడ్డి మున్సిపాలిటిలో 38వార్డులు ఉన్నాయి. ప్రస్తుతం ఒకస్తానం ఖాళీగా ఉంది. ప్రస్తుతం పాలకవర్గంలో కాంగ్రెస్‌కు ఎనిమిది మంది సభ్యులు,బిజెపి సభ్యులు ముగ్గురు, ఎంఐఎంకు ఇద్దరు, మిగితావారు టిఆర్ ఎస్ సభ్యులు ఉన్నారు. సొంతపార్టీ సభ్యుల మద్దతుతో పాటు, ఇతర ప్రతపక్షపార్టీ సభ్యుల మద్దతు కూడగట్టే ప్రయత్నాల్లో అసమ్మతి కౌన్సిలర్లు నిమ్గమైనట్లు సమ చారం. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈనెల మొదటివారంలోనే జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస వినతిని ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అవిశ్వాస తీర్మా నంపై ఇప్పటికి 22మంది సభ్యుల సంతకాలుచేసినట్లు తెలిసింది.మున్సిపల్ చైర్మెన్‌తో పాటు, వైస్ చైర్మేన్‌పై కూడ ఆవిశ్వాస తీర్మానం పెట్టడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. అవిశ్వాస తీర్మానం నెగ్గితే, చైర్మేన్, వైస్‌చైర్మెన్ అభ్యర్థులు ఎవరేనది ముందుగానే నిర్ణయించుకొని ప్రయత్నాలు సాగిస్తు న్నట్లు సమచారం. అవిశ్వాస తీర్మానంకు ఒకవేపు ప్రయత్నాలు, ఆవిశ్వాసం తీర్మా నంను నిలువరించేందుకు చైర్మేన్‌భర్త తరపునుండి ప్రయత్నాలు జరుగుతుండటంతో సంగారెడ్డి మున్సిపాలిటిలో రాజకీయవేడి కొనసాగునుంది.రాబోయె రోజుల్లో ఈపరి ణామాలు ఏటుదారి తీస్తాయోచూడాల్సి ఉంది.గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌లకు మూడు, సంవత్సరాల అనంతరం అవిశ్వాసం, మండల పరిషత్ అధ్యక్షులకు, ఉపాధ్యాక్షులకు నాలుగు సంవత్సరాల అనంతరం అవిశ్వాస తీర్మానాలు పెట్టవచ్చు నని పంచాయతీరాజ్ చట్టంలో పెర్కొన్నారు. మున్సిపాలిటి చైర్మేన్,వైస్‌చైర్మేన్‌లపై ఆవిశ్వాసం తీర్మానం పెట్టడానికి మూడ సంవత్సరాలుగా ఉంది. దీనికి సంవరణలు చేసి, నాలుగు సంవత్సరాలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం, చట్టంను రుపొం దించినప్పటికి ఆమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం ఆచట్టం రుపుదాల్చాల్సి ఉంది. దీనికి సంబందించిన ఫైలు ప్రస్తుతం గవర్నర్ కార్యాలయంలో ఆమోదం కోసం ఉన్నట్లు తెలిసింది. అవిశ్వాస తీర్మానం విషయం తెరపైకి రావడంతో మున్సిపల్ పాలకవర్గంలోని అదికారపార్టీ సభ్యులు రెండు వర్గాలుగా చీలిపోయినట్టైంది. అవి శ్వాస తీర్మానం కొరకు ప్రయత్నాలు చేస్తున్న నాయకుల్లో కొందరు సభ్యులు, ఇటీవ ల మున్సిపల్ చైర్మేన్ భర్త బొంగులరవి చేపట్టిన జైపూర్ యాత్రలో అతనితో పాటు పాల్గొన్నట్లు తెలిసింది.

సంగారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయం

ప్రమాదకరంగా మురికి కాలువ

కాలువలో పడుతున్న చిన్నారులు.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

అల్లాదుర్గం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: మెదక్ జిల్లా అల్లాదుర్గం జాతీయ రహదారి 161 సర్వీస్ రోడ్డు పక్కన మురికి కాలువ పైకప్పు పగిలి ప్రమాదకరంగా మారింది. అల్లాదుర్గం మండల ప్రజలు బస్సు ఎక్కడానికి తరుచు ప్రమాదాలకు గురౌతు న్నారు. అల్లాదుర్గం మొట్టుగడ్డ రహదారిపై నుండి నిత్యం సంగారెడ్డి, పటాన్‌చెరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు అధిక సంఖ్యలో వస్తుంటాయి. ఈ చౌరస్తావద్ద బస్సు ఎక్కడానికి నిత్యం వందలాది మంది ప్రయాణీకులు రోజు తమ తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు వస్తుంటారు. అల్లాదుర్గం బస్టాప్ వద్ద బస్సు ఎక్కెందుకు కూడలిగా ఉండడంతో నిత్యం రేగోడ్, అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు నిత్యం వస్తుపోతుంటారు. గత కొన్ని నెలలుగా రహదారి పక్కన పైకప్పు ప్రమాధకరంగా ఉండడంతో ఇప్పటివరకు చాలా మంది ప్రయా ణీకులు ఈ మురికి కాలువలో పడి ప్రమాధాలకు గురైయ్యారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓ ప్రయాణీకుడు బస్సు ఎక్కడానికి వెళ్లి మురికి కాలువలలో పడి గాయాలపాలైనాడు. ఈ బాధితుడు అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశాడు. రహదారి మరమ్మత్తులు చేసే సంస్థ నిత్యం ఈ జాతీయ రహదారిపై తిరుగుతున్న ప్రమాధకరంగా మారిన పైకప్పును పట్టించుకున్న పాపన పోలేదని పలువురు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. రహదారి భద్రతకు లక్షలాధి రూపా యలు వెచ్చిస్తున్నా, రహదారి బాధ్యత చూసి కూడా సంస్థ చూడనట్లుగా వ్యవ హరించడంతో ఈ మురికి కాలువ వద్ద నిత్యం ప్రమాదాలకు గురిఅవుతున్నారు. రోడ్డుపై గుంతలు పడిన ఇతర మరమ్మత్తులు ఉన్న మురికి కాలువలపై పై కప్పులు పోయిన వెంటనే మరమ్మత్తు పనులు చేయవల్సిన అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఎన్‌హెచ్ఐ హైవే అధికా రులు నిర్లక్ష్యదోరిని వీడి రోడ్డుపక్కన మురికి కాలువలపై పై కప్పులు ఊడి, ప్రమా ధకరంగా మారిన వాటికి మరమ్మత్తు పనులు చేయించి, ప్రయాణీకులకు సౌకర్యం కల్పించాలని అల్లాదుర్గం మండల ప్రజలు అధికారులను కోరుచున్నారు.

బస్టాండ్ వద్ద ప్రమాదకరంగా మారిన మురికి కాలువ

జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

మహాశివరాత్రి జాతర పోస్టర్‌ను ఆవిష్కరణ

ఝరాసంగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రజలచే నిత్యపూజలందుకుంటున్న ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివ రా త్రిని పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహించే జాతర వాల్ పోస్ట ర్‌ను గురువారం ఆవిష్కరించారు. జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆలయ కమిటి బాధ్యులు, అర్చకులు, గ్రా మస్థులు పెద్ద సంఖ్యలో క్యాంప్ ఆఫీసుకు చేరుకుని ఎమ్మెల్యేచే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మా ణిక్‌రావు మాట్లాడుతూ జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలు గకుండా దైవదర్శనం చేసుకునేలా జాగ్రలు తీసుకోవాలని ఆలయ కమి టి బాధ్యులను, ఆలయ ఇఓ శశిధర్‌ను ఆదేశించారు. ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ ఇఓ శశిధర్, ఆలయ ప్రధాన అర్చకు లు సందిల బసయ్యస్వామి, ఆలయ ధర్మకర్తలు ఎంని నాగన్న, మల్లి కార్జున్, నారాయణ, నాగన్న, నాగేశ్వర్, లక్ష్మయ్య, సిద్దన్నపాటిల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివస్వాముల మహాపడిపూజ

శివస్వాములు పడిపూజలు నిర్వహిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామం గురువారం శివనామస్మరణతో మర్మోగింది. గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శివస్వాములు మహాపడిపూజ కార్యక్రమా న్ని భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మెట్లకు పడిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివస్వాములు శివుడిని స్మరిస్తూ పాడిన పాటలు, ఆడిన ఆటలు చూపరులను ఆద్యాత్మికత వైపు మళ్లించా యని చెప్పవచ్చు. గ్రామ శివస్వాములతో పాటు పరిసర గ్రామాల శివ స్వాములు పూజా కార్యక్రమాలకు చేరుకుని పూజలు చేయడం, పూ జలను గ్రామస్థులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల భక్తులు చేరుకోవడంతో రామలింగేశ్వర ఆలయ పరిసరాల్లో పండగ వాతా వరణం నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులు శ్రీరామలింగేశ్వ రుడి ని,పడిపూజను దర్శించుకున్నారు.

బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా సుధీర్‌కుమార్

సుదీర్‌కుమార్‌కు ధృవపత్రం అందచేస్తున్న నరేందర్‌రెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని చింత ల్‌ఘట్టు గ్రామానికి చెందిన సుధీర్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి నియామకత్రాన్ని గురువారం అందచేశారు. సుధీర్‌కుమార్ గతంలో టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా సేవలు అందిం చారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి బిజెపిలో చేరడంతో సుధీర్‌కు మార్‌కు పార్టీ జిల్లా బాధ్యతలు అప్పగించారు. పార్టీ అభ్యున్నతికి తన వంతు సేవలు అందిస్తానని, జహీరాబాద్ నియోజకవర్గంపై బిజెపి జండా ఎగిరేలా చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో బిజెపి నాయ కులు న్యాల్‌కల్ మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావు పాటిల్, నౌబోద్ జగన్,శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌పాటిల్, అశోక్ బెల్కేరి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

ఎల్ఓసి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

నిరుపేదలకు కార్పొరేటర్ స్థాయి వైద్యం అంద